13

# ఎజ్రా, నెహెమ్యా: చెరనుండి తిరిగి వచ్చుట

**చదువవలసిన అధ్యాయాలు:** ఎజ్రా 1, 3-10; నెహెమ్యా 1-8, 13.

**శీర్షికలు**

బబులోను చెరలోనుండి రెండవసారి వచ్చిన ఇశ్రాయేలీయులను నడిపించిన యాజకుని పేరట ఎజ్రా అనే పుస్తకం పిలువబడింది. మూడవసారి వచ్చిన జనులను నడిపించిన ప్రధానమైన పాత్ర పేరట నెహెమ్యా అనే పుస్తకం పిలువబడింది.

**పూర్వ చరిత్ర**

చెర కాలము 70 సంవత్సరాలు ఉంటుందని యిర్మీయా ప్రవచించాడు (యిర్మీయా 25:11, 12; 29:10). క్రీ.పూ. 605లో రాజ వంశీయులను బబులోనుకు తీసికొని పోవడంతో ఆరంభమైన ఈ 70 సంవత్సరాలు (2 రాజులు 24; దానియేలు 1), జెరుబ్బాబెలు నాయకత్వంలో మొదటి గుంపు తిరిగి రావడంతో ముగించబడతాయి (ఎజ్రా 1). మూడు అంచెలుగా యూదులు చెరలోనికి కొనిపోబడ్డారు, మూడు అంచెలుగానే వారి తిరిగి రావడం జరిగింది.

మొదటి రెండుసార్లు తిరిగి రావడాన్ని గూర్చి ఎజ్రా గ్రంథం తెలుపుతుంది. క్రీ.పూ. 538లో, మొదటిసారి తిరిగి రాకను జెరుబ్బాబెలు నడిపిస్తాడు; అతడు గవర్నరుగా పని చేశాడు (హగ్గయి 1:1). అతనితో యెహోషువ యాజకుడుగాను (ఎజ్రా 3:2), హగ్గయి జెకర్యాలు ప్రవక్తలుగాను పని చేశారు (ఎజ్రా 5:1, 2). వారి ఎదుట నిలిచిన మహా గొప్ప సవాలు దేవాలయాన్ని తిరిగి కట్టడం.

ఎక్కువగా చెదరి పోకుండ తిరిగి వచ్చింది యూదా గోత్రమే గనుక, మిగిలినవారు "యూదులు" అని పిలువబడ్డారు (ఎజ్రా 4:23). అంటే కేవలం యూదా గోత్రమే తిరిగి వచ్చిందని దీని అర్థం కాదు. 12 గోత్రాల్లో మిగిలిన శేషం అంతా తిరిగి వచ్చారు (ఎజ్రా 6:17; 8:35).

దేవాలయం తిరిగి కట్టబడిన తరువాత కాలానికి ఎస్తేరు సరిపోతుంది. రమారమి 60 సంవత్సరాలు గతించిపోయాయి. అటు తరువాత ఎజ్రా రెండవ గుంపును నడిపించాడు క్రీ.పూ. 458లో. దేవాలయపు ఆరాధనను పునరుద్ధరించడం ఈ జనము పనిలో భాగమైయుంది. ఎజ్రా ధర్మశాస్త్రంలో ప్రవీణుడు. అతడు "శాస్త్రి" అని పిలువబడ్డాడు (ఎజ్రా 7:6).

ఎజ్రా మూడవసారి వచ్చినవారికి క్రీ.పూ. 444లో నాయకుడైన నెహెమ్యాతో కలిసి పని చేశాడు. యెరూషలేము గోడలు కట్టడానికి యితడు వచ్చాడు. నెహెమ్యా గవర్నరుగా పని చేశాడు (నెహెమ్యా 5:14). ప్రవక్తయైన మలాకీ ఎజ్రా, నెహెమ్యాలతో కలిసి పని చేసియుండవచ్చు. నెహెమ్యా గ్రంథంలోని చివరి అర్థ భాగమందలి సమస్యలను అతడు అడ్రస్ చేశాడు.

తన పేరుతో ఉన్న రచనను ఎజ్రా రచించియుండవచ్చు. 7-10లో ఉత్తమ పురుష ఉపయోగింపబడడాన్ని గమనించు. అతడు నెహెమ్యా గ్రంథాన్ని కూడ వ్రాసియుంటే, అతడు నెహెమ్యా యొక్క వ్యక్తిగతమైన రికార్డును ఉపయోగించుకొనియుండవచ్చు (నెహెమ్యా 1:1 గమనించు), పరిశుద్ధాత్మ యొక్క నడిపింపులో.

## అవుట్‌లైన్స్

### ఎజ్రా

I. తొలిసారి తిరిగి రావడం: దేవాలయం తిరిగి కట్టడానికి (1-6); సమరయుల వలన వ్యతిరేకత (4).

II. రెండవసారి వచ్చింది: ఆత్మసంబంధమైన స్థితిని నిర్మించడానికి (7-10).

### నెహెమ్యా

I. మూడవసారి వచ్చింది: ప్రాకార నిర్మాణంకొరకు (1-6).
   - A. ఎలా "నిర్మించాలో" ఒక గొప్ప మాదిరి.
     1. గొప్ప నాయకత్వం: నెహెమ్యా (ప్రార్థనాపరుడు: 2:4; 4:4, 5; 6:9, 14).
     2. గొప్ప సహవాసము: జనులు (2:18; 4:6).
   - B. నిరాశపరచే ప్రయత్నాలు.
     1. హేళన చేయడం (4:1-6).
     2. యుద్ధం (4:7-23).
     3. "శిఖరాగ్ర" సమావేశానికి ఆహ్వానం (6:1-4).
     4. నెహెమ్యా ఉద్దేశాలు నేరంగా వ్యాఖ్యానించబడ్డాయి (6:5-9).
     5. అబద్ధ ప్రవక్త (6:10-14).

II. ఆధిపత్యం చేస్తూ, జనాంగాన్ని తిరిగి కట్టడం (7-13).

### ఎజ్రా, నెహెమ్యాలనుండి పాఠాలు

దేవుడు రెండవ అవకాశాన్ని అనుగ్రహించే దేవుడు అనే మహా గొప్ప సత్యాన్ని అండర్‌లైన్ చేస్తూ యూదులు చెరనుండి తిరిగి వచ్చారు.

చెర యొక్క అనుభవంనుండి ఇశ్రాయేలీయులు నేర్చుకున్న ఒక పాఠం - విగ్రహారాధన యొక్క ఫలితం. మరల యూదుల మధ్య విగ్రహారాధన ఎన్నడూ ప్రధానమైన సమస్యగా ఉండలేదు.

వారు సతమతమౌతూ ఎదుర్కొంటూనే ఉండిన ఒక సమస్య మిశ్ర వివాహాలు - యూదేతరులతో వివాహాలు చేసికొనడం (ఎజ్రా 9, 10; నెహెమ్యా 13). ఒకడు ఎవరిని చేసికొంటాడు అనేది జీవితాన్ని వ్యత్యాసం చేస్తుంది.

నెహెమ్యా 8:8లో బైబిలు పఠనం, ఉపదేశించడం, ప్రసంగించడం అనేదానికి మహా గొప్ప వర్ణనలలో ఒకటి యివ్వబడింది.

మెస్సీయాను లోకంలోనికి తెచ్చుటకుగాను దేవుడు తన పనిని వారి మధ్యను కొనసాగిస్తున్నాడు. జెరుబ్బాబెలు రాజైన యెహోయాకీను యొక్క మనుమడు (1 దినవృత్తాంతములు 3:19), దావీదు రాజ వంశంలోనివాడు. అతడు క్రీస్తుకు పితరుడైయున్నాడు (మత్తయి 1:12)!

---

## యెహోవా మందిరమును విసర్జించుట
## (నెహెమ్యా 13:1-11)

నెహెమ్యా యెరూషలేము ప్రాకార పునః నిర్మాణకుడుగా తెలియబడ్డాడు కాని దానికంటె మరి కఠినమైన అనేక పనులను చేశాడు. గ్రంథంలోని తొలి 6 అధ్యాయాలు ప్రాకార నిర్మాణం చుట్టు తిరుగుతాయి. చివరి ఏడు అధ్యాయాలు యూదా గవర్నరుగా పని చేయడానికి సంబంధించినవి. జనులను తిరిగి నిర్మించడం గోడల నిర్మాణంకంటె మరి ఎక్కువ కష్టమైన పనియైయుంది.

నెహెమ్యా ఎదుర్కొన్న అత్యంత కష్టమైన పనిని 13వ అధ్యాయం తెలుపుతుంది. 12 సంవత్సరాల కాలము గవర్నరుగా పనిని నిర్వహించిన తరువాత, కొంత కాలం తిరిగి బబులోనుకు వెళ్లినట్టున్నాడు. తిరిగి అతడు యూదాకు వచ్చినప్పుడు, తాను జరిగించినదానిలో ఎక్కువ భాగం తిరిగి చేయవలసి వచ్చింది. 13వ వచనంలో సంగ్రహము చేయబడిన ప్రశ్నలో కన్పిస్తుంది: *"దేవుని మందిరమును ఎందుకు లక్ష్యపెట్టలేదు?"*

నెహెమ్యా వెళ్లక ముందు, దేవుని చిత్తాన్ని జరిగించడానికిని, ఆయనను మహిమ పరచుటకును జనులు తమ్మును తాము అప్పగించుకున్నారు (10:28, 29). ఏదియెలాగున్నా, తాము చేస్తామని చెప్పుకున్న ప్రతిదీ వారు చేయలేదు; వారు చేయమని చెప్పిన ప్రతిదీ వారు చేశారు. వారు యెహోవా మందిరాన్ని వదిలివేశారు.

యెహోవా మందిరాన్ని విసర్జించడంలో దేవాలయము యొక్క నిర్ణయ సేవలు మానివేయడం నియమింపబడిన బలులు అర్పించకపోవడం మాత్రమే కాదు, అంతకంటె యింకా ఎక్కువ అందులో ఉంటుంది. దేవాలయ సేవలను విసర్జించడం ప్రజల భక్తిలో సాధారణంగా పతనం జరిగిందనడానికి గురుతైయుంది. వారి జీవితాల్లోను, హృదయాల్లోను దేవుని సేవించడం దేవుని మహిమపరచడం అనేవి రెండవ స్థానానికి

దిగజారాయి.

ఇంతకు ప్రశ్న ఏమంటే – “ఎందుకు?” వారు దేవుని మందిరాన్ని ఎందుకు అలక్ష్యం చేశారో మన లేఖన భాగం అనేక కారణాలనిస్తుంది – నేడు జనులు ఎందుకు అలా చేస్తారు.

I. ప్రజలు దేవుని మందిరాన్ని అజ్ఞానంవలన విసర్జించారు (13:1–3).
   A. తక్కిన సమస్యలన్నిటికి యిది ప్రాథమికమయ్యింది. వారికి దేవుని చిత్తం తెలియదు.
   B. హాజరవ్వడంలోగాని పనిలో ఉండడంలోగాని దేవుని మందిరాన్ని విసర్జించడం వెనుక జ్ఞానహీనత ఉంటుంది.

II. లోకంలోనుండి జనులు తమ్మును తాము వేరుచేసికోనందున జనులు దేవుని మందిరాన్ని విసర్జించువారైయుంటారు (13:1–3).
   A. యూదులు ప్రత్యేకింపబడిన జనంగా ఉండాలి (ద్వితీయోపదేశకాండము 23:3–5). విగ్రహారాధకులతో సన్నిహిత సంబంధాలు పెట్టుకొని వారు తమ ప్రత్యేకతను పోగొట్టుకున్నారు.
   B. మనం ప్రత్యేకింపబడిన జనులుగానే ఉండిపోవాలి (2 కొరింథీయులకు 6:14–18; రోమా 12:2; యాకోబు 4:4; 1 యోహాను 2:15–17). మనం లోకంలో ఉండాలేగాని లోక సంబంధులుగా ఉండకూడదు (యోహాను 17:11, 14–16).

III. తమ జీవితంలోని అపవిత్రతను బట్టి జనులు యెహోవా మందిరాన్ని నిర్లక్ష్యపెట్టారు (13:4–8).
   A. రాజీపడే స్వభావంతో నాయకులు సహితం బాధింపబడ్డారు. సమస్యకు పరిష్కారం కనుగొనక ముందు వారు తమ అపవిత్రతను పోగొట్టుకోవాలి.
   B. ఆలోచనలోను (ఫిలిప్పీయులకు 4:8), జీవితంలోను మనం శుద్ధిగా ఉండాలి (యాకోబు 1:27; 1 తిమోతి 5:22).

IV. ధనాపేక్షవలన పిసినితనంవలన జనులు యెహోవా మందిరాన్ని అలక్ష్యం చేస్తారు (13:10–13).
   A. దశమ భాగం యిచ్చేలా నెహెమ్యా శ్రద్ధ వహించాడు.
   B. క్రొత్త నిబంధనలో పదియవ వంతు యిమ్మని మనం చెప్పబడలేదు కాని మనం వర్ధిల్లినకొలది యివ్వవలసియుంది: 1 కొరింథీయులకు 16:2; 2 కొరింథీయులకు 9:6, 7.

V. ప్రజలు దేవుని యింటిని ఎందుకు విసర్జిస్తున్నారంటే ప్రభువు దినం యితర దినాలవంటిదేయని వారు ఆలోచిస్తారు (13:15-17).
   A. దేవుని గూర్చిన సంగతులు ఆలోచించడానికి సబ్బాతు దినం వేరుచేయ బడింది.
   B. ప్రభువు దినం నేడు మామూలు దినంగా చూచే సవాలును మనం ఎదుర్కొంటున్నాం. మనం సమస్య భాగంలో ఉన్నామా లేక పరిష్కార భాగంలో ఉన్నామా?

VI. జనులు యెహోవా మందిరాన్ని ఎందుకు విసర్జిస్తారంటే, ప్రభువునొద్దనుండి తమ్మును తొలగించే జనులను వివాహాలు చేసికొంటున్నారు (13:23-25, 28).
   A. వివాహపు జంటలో ఒకరు ప్రక్కకు లాగుతుంటే దేవుని సేవించడం కష్టమౌతుంది.
   B. 2 కొరింథీయులకు 6:14 చూడు.

ముగింపు: ఈ అధ్యాయంలో రెండు విషయాలు వేరుగా నిలుస్తాయి:
   A. నెహెమ్యా యెహోవా మందిరాన్ని ప్రేమించాడు. మనం సంఘాన్ని ప్రేమిస్తున్నామా (1 తిమోతి 3:15)?
   B. దేవుని చిత్తానికి సంబంధించింది చేయనవసరం వచ్చినప్పుడు, నెహెమ్యా చేశాడు. మనం చేస్తున్నామా?